వంశీ

# గాలికొండపురం
# రైల్వేగేటు



# గాలికొండపురం రైల్వేగేటు

## వంశీ

ఎమెస్కో

**గాలికొండపురం రైల్వేగేటు**
**వంశీ**

ప్రథమ ముద్రణ:
నవంబర్, 1988
ద్వితీయ ముద్రణ: **నవంబర్, 2007**

మూల్యం: **70/-**

డి.టి.పి.
**పల్లవి గ్రాఫిక్స్**
హైదరాబాద్.

ప్రింటర్స్

ప్రచురణకర్తలు
**ఎమెస్కో బుక్స్**
విజయవాడ - 2
ఫోన్స్ : 98499 92890

# అంకితం

శ్రీ వి. మధుసూదనరావు, శ్రీ కొమ్మినేని శేషగిరిరావు,
శ్రీ కె.విశ్వనాథ్, శ్రీ సింగీతం శ్రీనివాసరావు,
శ్రీ భారతీరాజా, బాపు, కె. బాలచందర్, వి.శాంతారామ్,
సత్యజిత్‌రే, గురుదత్, బిమల్ రాయ్,
విలియమ్ వైలర్, అకీరాకురసోవా, జోల్టన్ ఫాబ్రి,
క్రిస్టోఫ్ కిస్లోవస్కీ, స్టాన్లీ కూబ్రిక్, ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్,
ఇంగ్మార్ బర్గ్‌మెన్, ఫెలిని, టార్కవస్కీ, జాన్ హూస్టన్,
గెస్సెప్పి టోరంటోర్
ఈ మహానుభావులందరికీ నమస్కరిస్తూ
భక్తితో ఈ నవల్ని సమర్పిస్తున్నాను.

–వంశీ

# కృతజ్ఞతలు

శ్రీ నాయుని కృష్ణమూర్తి

శ్రీ పట్నాయక్ (అరకు)

శ్రీ జి.ఎన్.మూర్తి (వైజాగ్)

శ్రీ ఆనందరావు, స్కూల్ టీచర్ (సుంకరమెట్ట)

డాక్టర్. ఎమ్.చంద్రమౌళి (సుంకరమెట్ట)

శ్రీ వాసు (శిమిలిగూడా స్టేషన్ సూపర్నెంట్)

బొర్రాగుహలు రైల్వేస్టాఫ్

వీరంతా ఈ నవల రాయడానికి చాలా సహకరించారు. వారికి నా కృతజ్ఞతలు.

# గాలికొండపురం రైల్వేగేటు

మహారణ్యంలో చాలా ఎత్తయిన కొండల సమూహం మధ్యలోవున్న ఆ చిన్న స్టేషను పేరు గాలికొండపురం రైల్వేగేటు. స్టేషనుకి దిగువగా వుంది ఊరు.

అప్పుడు సమయం రాత్రి 12 గంటలు. వచ్చే రైళ్ళేమీ లేకపోవడంతో నిశ్శబ్దంగా వుందా ప్రాంతం. చేతితో తాకితే చీకటి పొడి రాలుతుందా అనిపించేటంతటి కటిక చీకటి. నిద్రపోని రుషిపక్షుల అరుపులు. ప్రేతాత్మగొంతులా ఎత్తయిన గాలికొండ మీంచి సుళ్ళు తిరుగుతూ వీస్తున్న గాలులు. ఎదుటి మనిషి స్పష్టంగా కన్పించనంత దట్టంగా మూసుకుపోయిన మంచు. కేన్సర్‌లా నరాలు కొరుకుతున్న చలికి మెలికలు తిరుగుతున్న ప్రకృతి కన్య, చీకటి దుప్పటి నిలువునా కప్పుకుంది.

గడ్డ కట్టిన ఆ అందంలో చాలా పొద్దు గడిచింది.

హఠాత్తుగా శబ్దాలు...

స్టేషను మధ్య రైలుపట్టాల మధ్యనున్న ఉడెన్ స్లీపర్స్ మీద వేగంగా పరిగెడ్తున్న బలిష్టమైన ముగ్గురు వ్యక్తుల్ని చేతిలో రివాల్వర్‌తో ఛేజ్ చేస్తున్నాడతను.

కొంతదూరం వెళ్లాక రైలుబాట పక్కనే లోయలోకి వెళ్ళడానికి వున్న చిన్న కంకర దారిలోకి దిగి జరజరా జారి, దొర్లి, క్షణాల్లో మాయమయ్యారు ముగ్గురూ. అది గమనించని అతను తిన్నగా ముప్పైఏడో నెంబరు టన్నల్‌లో పరుగెట్టి, అలా కొంతదూరం వెళ్ళాక ఆగి వాళ్ళు ఎటువెళ్ళారో అర్థంగాక అటు ఇటు తచ్చాడుతూ కొన్ని క్షణాలు ఒకచోట ఆగాడు. అంతే– రింగ్ ఆకారంలో వుండి గుప్పెటికి సరిపడే చుట్టుకొలతతో వున్న తాడొకటి మెరుపువేగంతో అతని మెడలో పడటం, విడదీసుకునే ప్రయత్నం చేసేలోపే అది బలంగా బిగుసుకుపోవడం జరిగిపోయాయి.

ఊపిరాడక గిలగిల్లాడుతున్న అతని ముక్కుకి క్లోరోఫాం నింపిన తెల్లటి సిల్కు గుడ్డ మెత్తగా అడ్డబడడంతో క్షణాల్లో స్పృహతప్పి పట్టాలమీద క్రాస్‌గా పడిపోయాడు.

సిగ్నల్‌లో ఎర్రదీపం ఆరి పచ్చదీపం వెలగడంతో ముగ్గురూ అక్కడ్నుంచీ పరుగుపెడ్తూ వెళ్ళిపోయారు.

కాస్సేపటికి అతను పడున్న పట్టాలమీదుగా ఏభై లోడు వేగన్లు బిగించివున్న పొడుగాటి గూడ్సు ట్రైను శరవేగంగా ప్రయాణిస్తూ వస్తోంది. పడివున్న అతనిలో కదలిక లేదు.

బాగా దగ్గరకొచ్చేసిన ట్రైను అతన్ని ముక్కలుగా చీల్చుకుపోవడానికి ఇక పది అడుగుల దూరం మాత్రమే ఉంది. అతనికి క్లోరోఫాం మత్తు వదలడానికి ఇంకా రెండు గంటలు పడ్తుంది.

* * *

గ్రీష్మం ఆ ప్రాంతానికి రాదు.... ఎటు చూసినా వసంతం. పచ్చరంగులోనే రకరకాల రంగుల జాడల నీడల పొడలు.

పచ్చని ఒక శిఖరాన్ని మరో శిఖరం దాన్ని ఇంకో శిఖరం అలా అల్లిబిల్లిగా అల్లుకుంటూ కొన్ని వందల మైళ్ళు పెనవేసుకుపోయాయా మహారణ్యంలో. తెల్లటి మబ్బులు ఆ శిఖరాన్ని తాకుతూ బద్ధకంగా ప్రయాణిస్తూ, అప్పుడప్పుడూ దట్టంగా మూసుకుపోయి కాస్సేపు వర్షించి మళ్ళీ తెల్లగా తెరిపిస్తుంటాయి. అక్కడక్కడా శిఖరాల్నుంచి తెల్లగా నురుగులు కక్కుతూ కిందికి వీస్తుంటుంది అక్కడ సుళ్ళు తిరిగే గాలి. కొండల అంచున ముచ్చటగా మెరుస్తూ ఒరియాలో అందంగా పాడే రవికలులేని పైడి, పొరజా, కోంధు, కుటియా జాతుల గిరిజన యువతులు మెరుపుల్లా మెరిసి హఠాత్తుగా మాయమవుతుంటారు. కొండపైనుంచి లోయల్లోకి చూస్తే నెత్తిమీద కర్రల మోపుల్తో ఆ అడవుల్లో తిరిగే రైలుబళ్ళలా ఒకరి వెనుక ఒకరు జేరి లయబద్ధంగా పరుగులాంటి నడకతో ప్రయాణిస్తూంటారు మగాళ్ళు... నీరు పారే ప్రతి కొండ అంచునా ఏడేసి ఇళ్ళు కలిసి ఒక గ్రామం వెలసి ఉంటాయి ఆ అరణ్యంలో.

తైడ, శివలింగపురం, శిమిలిగూడ, డముకు అరకు, బాలకృష్ణరాజపురం ఇలా ఒరియా కలిసిన తెలుగు పేర్లతో పిలువబడ్తుంటాయి అక్కడి గ్రామాలు. ఆ అద్భుతమైన అందాలకు అంతం ఏ వాగు అంచున వుందో తెలియదు. అద్భుతం మట్టుకు అరకులోయ అంచుల్లో సంచరిస్తుందట. ఇన్ని అందాల్ని తనలో ఐక్యం చేసుకున్న దండకారణ్యం, ఇతిహాస గాథల్లో దండకారణ్యం ఒక్కటేనని చరిత్ర సత్యం చెబుతుంది.

విశాఖపట్నానికి ఈశాన్యమూలన వున్న శృంగవరపుకోట దాటి ఇరవై కిలోమీటర్లు వెళ్తే చిలకగడ్డ అనే ఊరుతో మొదలు అవుతుంది ఈ దండకారణ్యానికి ఘాట్‌రోడ్. అప్పుడప్పుడూ ఎదుటి మనిషి కన్పించనంత దట్టంగా కమ్ముకుపోయే

మంచు, ప్రయాణించేవారికి ముందునుంచి ఏమొస్తుందో పది అడుగుల దూరంలోగానీ తెలియని భయంకరమైన మలుపులతో, భయానకమైన అగాధాల అంచుల్లో బ్రిటీషర్స్‌కాలంలో తెలివిగా మెలివేయబడిన ఈ బాట ఆ కొండల్లో దాదాపు నలభై అయిదు కిలోమీటర్ల దూరంలోవున్న అరకులోయ వరకూ ఇంత గజిబిజిగానే సాగుతుంది.... దీనికంటే అందమైంది, భయంకరమైంది, భయానకమైంది రైలు మార్గం.

కిరండోలు గనుల్లోంచి బైటపడే ఐరన్ ఓర్ (ఇనుముకి ముడిసరుకు)ని విశాఖపట్నం తరలించి అక్కడ్నించి జపాన్‌కు షిప్పుల్లో ఎక్స్‌పోర్ట్ చేసే నిమిత్తం 1958 జనవరి 15 తేదీన కొత్తవలసనించీ కిరండోలు వరకూ రైల్వేలైను వేయడం ప్రారంభించారు. అడవుల్ని నరికి కొండల్ని తొలిచి ఈ బాట వేసే ప్రయత్నంలో వందలాది కూలీలు మరణించారు. చివరికి జూలై 1969 ఒకటోతేదీ నాటికి పూర్తయిన ఈ మెలికల రైలుమార్గంమీద అప్పటి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరైన యు.జి.కె.రావుగారి చేత ప్రారంభోత్సవం చేయించి మొట్టమొదటి రైలు నడిపించిందట ఆగ్నేయరైల్వే.

కొత్తవలసనుంచి ప్రారంభమయ్యే ఈ రైలుమార్గంలో బొడ్డవర అనే స్టేషన్ దాటడంతో మొదలవుతుందీ ఘాటీ. మొదట్లో డీసిల్ ఇంజన్లు వుండేవి.... పోను పోను ఈ లైనుని ఎలక్ట్రిఫై చేశారు. సీల్‌వెల్‌కి 3566 అడుగుల కొండలెక్కుతూ వెళ్లే రైలు కిరండోలు నుంచీ లోడుతో వచ్చేటప్పుడు బ్రేక్ వాక్యూమ్ పవర్ స్ట్రాంగ్‌గా వుండటం కోసం మూడు ఇంజన్లు తగిలిస్తారు. ఆసియాలోవున్న బ్రాడ్‌గేజ్ లైన్స్‌ల్లో కల్లా ఎత్తయిన “శిమిలిగూడా” అనే స్టేషను ఈ లైన్లోనే వుంది. గంటకి నలభై కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే గూడ్సు రైళ్ళు మార్గమధ్యంలో ఎదురయ్యే చిన్న చిన్న స్టేషన్లలో అవసరమైతే ఆగుతూ ముందుకెళ్తుంటాయి.

ఈ అరణ్యంలో వున్న చిన్న చిన్న స్టేషన్లలో.... గాలికొండపురం రైల్వేగేటు అనే స్టేషను కూడా ఒకటి.

మేఘాలతో మూసుకుపోయే ఎత్తయిన కొండల సమూహం కిందవున్న అందమైన లోయలో వుందీ స్టేషను.... ఆ ప్రాంతంలో వున్న కొండల్లోకల్లా ఎత్తయిన ఒక కొండమీంచి ఎప్పుడూ గాలి వీయడంవల్ల దానికి గాలికొండపురం అనే పేరు స్థిరపడింది.... దాని శిఖరంమీద తను పాలించే ప్రజలకి నమస్కరిస్తూ నిల్చున్న చిన్న ఆంజనేయస్వామి గుడి కిందవున్న స్టేషన్‌లోంచి మెరుస్తూ కనిపిస్తుంది. స్టేషన్ వెనకేవున్నాయి పాతబడ్డ స్టాఫ్ క్వార్టర్స్. వాటికి కాస్త దూరంగా యాభై పొదరిళ్ళతో

అల్లుకుని ఉంది గాలికొండపురం గ్రామం. పచ్చని లోయల సమూహం అయిన ఆ ప్రాంతానికి దగ్గరలోనే గుహలూ, జలపాతాలు మైళ్ళ విస్తీర్ణంలో వున్న కాఫీ ప్లాంటేషన్స్‌తోపాటు కొన్ని విచిత్రమైన ప్రదేశాలున్న కారణంగా రైలుమార్గం పడ్డప్పటినుంచీ చిన్న యాత్రాస్థలంగా మారిందీ గాలికొండపురం రైల్వేగేటు. అరకు చూడ్డానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పకుండా వచ్చి వెళ్తారు. కొందరయితే సరాసరి ఇక్కడికే రావడం జరుగుతుంది. గూడ్సుబళ్ళతోపాటు రోజుకోసారి పాసింజరుబండి కూడా ప్రయాణం చేస్తుందా మార్గంలో. అక్కడ్నుంచి మరే ప్రాంతానికయినాసరే ఈ రైలుమార్గం తప్ప కాలిబాట కూడా లేకపోవడంవల్ల ఆ పాసింజరు బండెక్కి పక్కనేవున్న అరకో, దూరానవున్న వైజాగో వెళ్ళి కావల్సిన సామాన్లు తెచ్చుకుంటారు ఇక్కడి రైల్వే ఉద్యోగులు.

మాలీ అని పిలువబడే తమిళుడైన ముసలి స్టేషన్ సూపర్నెంట్ టి.జి. మహాలింగం, జగన్నాథం అనే గైడూ, స్టేషన్లో బండి ఆగగానే దిగే ఇద్దరు ముగ్గురు యాత్రికులకి చాలా అభిమానంతో స్వాగతం చెబుతారు.

అరకు దాటితే ఒరిస్సా రాష్ట్రం వచ్చేస్తుంది. సహజంగా ఏ రాష్ట్రం బోర్డర్‌లో వున్నవాళ్ళకయినా రెండు భాషలూ తెలీడంవల్ల ఆ రెండింటినీ కలగలిపి మాట్లాడేస్తుంటారు. రెండు రాష్ట్రాల జనం ఇటుపక్క అటుపక్క కూడా ఉంటారు... స్టేషను వెనుక క్వార్టర్స్‌కి కాస్త దూరంగా రెల్లుగడ్డితోవేసిన చిన్న కాఫీహోటలు యజమాని ఒరియా కుర్రాడు హరిబొంధు, అందమైన అతని భార్య పులుమొన్నీ టూరిస్టులకి శుచిగా వండి వడ్డించి వాళ్ళిచ్చింది తీసుకుంటారు. వచ్చినవాళ్లు ఎవరైనా రాత్రి వుండడానికి మహాలింగం అక్కడ క్వార్టర్స్‌లేని రోజుల్లో రైల్వే కూలీలతో కట్టించుకున్న ఒక పాతఇల్లుని గెస్ట్‌హౌస్‌గా మార్చి రూమ్‌కు రెండు రూపాయల చొప్పున అద్దె వసూలుచేసి ఆ వచ్చింది ఆంజనేయస్వామి హుండీలోవేసి, స్వామి తిరుణాళ్ళకి ఖర్చు చేస్తుంటారు.

అసలే అందాల్ని దాచుకున్న ఆ అరణ్యం మధ్యలో మరిన్ని అందాల్ని సంతరించుకున్న ఆ గాలికొండపురం రైల్వేగేటుని టూరిస్టులు వెళ్ళిపోతూ ఇది జాలిగుండెపురం రైల్వేగేటు అంటుంటారు. ఆ పచ్చని ప్రాంతంలాగే మనుషులు కూడా స్వచ్ఛమైన గుండెల్తో కళకళలాడుతూ వుండడానికి వెనక బలమైన కారణం సుగుణ అనే పాతికేళ్ళ స్కూల్ టీచర్. సన్నగా పొడుగ్గా వుండే ఆమె కాస్త నల్లగా ఉంటుంది... విశాలంగా వుంటాయి నల్లటి ఆమె కళ్లు. నిత్యం ఎర్రగావుండే

పెదవులచుట్టూ వుండే రేఖలు అద్దంముందు కూర్చుని దిద్దుకున్నట్టుంటాయి. గాలికొండ వెనుక కీకారణ్యంలో అప్పుడప్పుడూ కలతిరిగే కాలనాగులా వుంటుంది సవరంలేని పొడుగాటి ఆమె జడ.

అక్కడి సౌందర్యాల సమాగమంలో నిత్యం ఉదయిస్తూ, అస్తమించే పురాతనమైన సూర్యుడ్ని చిదిమి పెదవులకి, నుదుటికి అంటించుకుంటుం దనిపించేంత సుందరంగా, స్వచ్ఛంగా, స్పష్టంగా వుంటుందామె పెదవిపైన నుదుటిపైనా, వుండే సింధూరం రంగు కాంతి. కలల్లా కళకళలాడుతూ, విశాలంగా విస్తరిస్తూ, వినోదిస్తూ, శోధిస్తూ వుంటాయామె నీలికనులు. లోయలో మంచు కురవకముందు పూసిన ఒలిసిపూవు ముక్కు. అడివిలో శ్రీ చందనం పూసినట్టు చెంపలు.

అక్కడి సౌందర్యాల మధ్య కలంకారీ అద్దకంలాంటి పవిత్రమైన అందంతో హరిణంలా చరించీ, అప్పుడప్పుడూ వివిధ వర్ణాల హసనాలతో హసించే అతి సామాన్యమైన ఆమె, నా ఆత్మాభిమానమే నా ఐశ్వర్యం అనే ఊహాగానంచేస్తూ అరకులోయ మంచుతెరల అంచుల్లో సంచరించే అసమాన్యమైన దివ్యవనిత.

సాటిమనిషి ఆపదలో వుంటే ఆదుకోవడం, నిజాయితీ పాఠాలు చెప్పడమే గాకుండా నిజాయితీగా బతకాలనుకోవడం ఆమె తత్వంలో భాగాలు.

అక్కడి గ్రామాలు చాలా చిన్నచిన్నవి అవడంవల్ల నాలుగు, మూడేసి గ్రామాలకి ఒక ప్రెసిడెంటు వుంటాడా ప్రాంతంలో.... ఆ చుట్టుప్రక్కల ఆరు గ్రామాలకి ప్రెసిడెంటయిన ఓడియ్యా తన దగ్గరకొచ్చిన తగవులు కొన్నిటిని తీర్చలేని సమస్య వచ్చినపుడు సుగుణ ముందు పెడుతుంటాడు.

అక్కడి రైల్వే ఉద్యోగులూ, గిరిజనుల సమస్యలు సుగుణే తీరుస్తుంది.

## 2

"కెనడీగారు పుట్టినప్పుడు ఆయన తల్లిగారు ఇంట్లోలేరు.... ఇండియా అందాలు చూడ్డానికి వచ్చి ఆంధ్రాలో నెలరోజులు వుండిపోయారు. ఎక్జాట్లీగా ఇక్కడే ఈ అరకులోయ అందాల్నిచూస్తూ కెనడీ మదర్ తలమునకలయిపోయిన తరుణంలో అర్జెంటుగా అమెరికానుండి టెలిగ్రాం వచ్చింది. కెనడీ పుట్టాడని... తనకు అంతగొప్ప మహానుభావుడు కొడుగ్గా పుట్టాడని తెలిసిన ఆ మహాతల్లి ఆనందం పట్టలేక ఇదే.... ఇదే కొండలమీద దూసుకుంటూ పరిగెత్తుకెళ్ళి బంగాళాఖాతంలో దూకి ఈదుకుంటూ జపాన్ చేరి అక్కడ్నుంచి...."

"అండమాన్ వెళ్ళాడుగానీ ఇదిగో" వెనుకనుంచి ఓ సూట్‌కేస్ చేతిలో పట్టుకున్న ఆకారం తాలూకు చెయ్యి జగన్నాథం భుజంమీద పడ్డంతో... పురుగును విదిలించినట్టు ఆ చేతిని పక్కకు తోసేసిన జగన్నాథం ఫ్లాష్‌బేక్‌లోంచి ఇవతలకు రాలేదు.

"....కెనడీగారు పుట్టినపుడు నేను అమెరికాలోనే వున్నాను- వాళ్ళ మదర్ ఇండియా నుండి వచ్చేసి కొడుకుని చూసుకుని తెగ మురిసిపోయింది... అప్పుడు వైట్‌హౌస్‌కెళ్ళి అబ్బాయికి కెనడీ అని పేరుపెట్టమని చెప్పింది నేనే...."

"మరయితే జగన్నాథం సార్.... వాళ్ళమ్మ ఇండియాలో వుంటే, వాళ్ళబ్బాయి అమెరికాలో ఎలా పుట్టాడంటావ్?"

టీ గ్లాసుతో వచ్చిన హరిబొంధు అర్జంటుగా లాజికల్ పాయింటు లేవదీసే సరికి నోటినిండా కుక్కుకున్న తమలపాకుల్ని ఉమ్మేస్తూ అక్కడికొచ్చిన మాలీ "అది నాకు డౌటు వచ్చెనప్పా" అని రెచ్చగొట్టడంతో ఇక ఒళ్ళు మండిపోయిన జగన్నాథం.

"ఏడిసినట్టేవుంది చచ్చు ప్రశ్న.... ఏం? మొగుడు మరోచోట ఉండగా పెళ్ళానికి పిల్లలు పుట్టట్లేదూ.... సో సింపుల్.... హె.... హె.... అందుకే మీకు ఏది చెప్పాలన్నా తలప్రాణం తోకకొస్తుంది నాకు.... వెధవడౌట్లూ మీరూనూ. వాళ్ళ మదర్ ఇక్కడుంటే వాళ్ళబ్బాయి అక్కడెలా పుట్టాడని అడిగారా.... ఇంకాస్సేపు ఆగితే, ఈ లోయలో దూకి బంగాళాఖాతం ఎలా ఈదింది, కెనడీ కాలం నువ్వు బతికున్నావా అనీ కూడా అడిగేటట్టున్నావు- వీటన్నిటికీ ఒకటే సమాధానం.... మహాత్ములకు తెలియని విషయాలు ఏవీవుండవు.... రవిగాననిచో కవిగాంచునెయ్యదన్.... ఏదో నా అదృష్టం బాగానేక ఈ దేవరహస్యాలన్నీ మీకు చెప్పేస్తున్నాను..."

ఇందాక భుజం మీద చెయ్యివేసిన వ్యక్తి సహనం పూర్తిగా కోల్పోయాడు... అయినా మళ్ళీ చెయ్యివేసి మళ్ళీ "ఇదిగో" అన్నాడు.

వెనక్కి తిరిగి చూచి తనను పిలిచింది ఇందాక వెళ్ళిన రైలునుండి దిగిన కొత్త శాల్తీ అని పసికట్టాడు జగన్నాథం.

"జంటిల్మన్.... ఐ అప్రిషియేట్ యువర్ క్లవరీనెస్. మీరు బుల్స్ ఐ అంటే ఎద్దు కన్నును హిట్ చేశారు.... అర్జెంటుగా మీకీ ప్రాంతాలన్నీ చూపి ఈ లోయ అందాల్లో మిమ్మల్ని ముంచి లేవనెత్తి ఆ తర్వాత ఎండబెట్టి, ఇస్త్రీ చేసి తిరుగు టపాలో మీ ఊరు పంపిచేయగలిగిన సామర్థ్యం నా కొక్కడికే వుంది. ఆ సంగతి మీరు పసిగట్టే వుంటారు. అందుకే మన పెద్దవాళ్ళన్నారు మాణిక్యాన్ని మసిగుడ్డలో దాచిపెట్టడం అసాధ్యమని"

అతని వాక్ప్రవాహంలో అవతలి వ్యక్తి కాస్త దూరం కొట్టుకుపోయి మళ్ళీ నిలదొక్కుకుని బావురుమని ఏడ్పు మొహం పెట్టి ఇన్‌షర్ట్ చేసిన ఫేంటు కిందికి జారిపోతుంటే పైకి లాక్కుంటూ అన్నాడు.

"ఇదిగో నేను టూరిస్టును కాదు.

సూపర్నెంటు మాలీకి....ఇన్‌స్పెక్టరు డైలాగు సగం అర్థమై సగం అర్థంకాలేదు.

"యారపా....యిందపారు....అందశిని" అనడిగాడు.

గయ్ఁమంటూ లేచాడు ఇన్స్‌స్పెక్టర్ "నన్ను శని అంటావా? స్కూలును విజిట్ చెయ్యడానికి వచ్చాను స్కూల్ ఇన్‌స్పెక్టర్ని"

మాలికి అర్థమయింది "అప్పిడియా వణక్కంసార్....వాంగో.... ఎంద ఊరు మనది.... నాను ఇందస్టేషన్ సూపర్నెంట్....ఎన్ పేరు టి.జి. మగాలింగం" అనడంతో ఇన్స్‌స్పెక్టర్ శాంతించాడు అలాగా! నమస్కారం... నా పేరు జంబులింగం. ముసలిముండావాడ్ని అనికూడా కనికరించకుండా ఆ డిస్ట్రిక్ట్ ఆఫీసరు ఈ చలిలో పడి ఇక్కడే చావమని పంపాడో ఏమో...

జగన్నాథం అడ్డుపడ్డాడు. "మీ ఆవేదన చూస్తుంటే నాకు త్రీ ఇయర్స్ బేక్ అరకు చూడ్డానికి వచ్చిన ఒక జర్మన్ వృద్ధ దంపతులు గుర్తొస్తున్నారు. వాళ్ళూ మీలాగే ఈ చలికి తట్టుకోలేక మూడ్రోజుల్లో రక్తం గడ్డకట్టి నిప్పుల్లో చేతులు పెట్టినా ఆ రక్తం కరక్క ఇక్కడే ఈ ప్లాట్‌ఫారం మీదే ఆ స్తంభానికి ఒకేమారు ఉరేసుకు చచ్చారు. అప్పుడు వాళ్ళను కిందికి దించి పాతిపెట్టి అంత్యక్రియలు చేసింది నేనే... అందుగ్గాను ఫిఫ్టీ రూపీస్ ఖర్చయితే ఇంకో టూరిస్ట్‌ను ఈ గాలికొండపురం అందాల్లో."

"ముంచి లేవనెత్తి ఎండబెట్టి ఇస్త్రీచేసి సంపాదించావు... నాయనా ఆ మాట చెప్పకు నేను ఇపుడే గబుక్కున ఆ స్కూల్ విజిట్ చేసి రైలెక్కేస్తా!"

"ఈ లోయల్లో నా గైడెన్స్‌లో ఇక్కడ సైట్ సీయింగ్ చెయ్యకుండా మీరెక్కడికెళతారులెండి! బైదిబై జంటిల్మన్ ఓ ఫిఫ్టీరూపీసుంటే సర్దుతారా... ఆ తర్వాత జమకట్టేస్తాను"

"దేనికీ? నేనీ చలికి రక్తం గడ్డకట్టి చస్తే అంత్యక్రియలకు జమకడతావా? బాబోయ్...." అంటూ అక్కడ్నించి పారిపోవడానికి మార్గమేమిటని అటు ఇటు చూడసాగాడు.

"ఎందప్పా జగన్నాథం.... నువ్వలా మాట్లాడితే సారు జడుసుకుంటారు... వాంగోసార్.... ఒక కప్పు టీ తాగి అప్పరం స్కూలుకు పోతారు"

ఎవరో ఒకరు జగన్నాథం బారినుండి రక్షిస్తారంటే వెంటబడి పారి పోయేట్టున్నాడు ఇన్స్పెక్టర్.

టీ కొట్లో కూడా జగన్నాథం వదిలిపెట్టలేదు.... పక్కకెళ్ళి కూర్చున్నాడు. టీ చప్పరిస్తూ అడిగాడు మాలీ, “ఇందప్పా నీ పేరు జంబులింగమా?”

మూతిముడుచుకున్నాడు జంబులింగం.

జగన్నాథం తాపీగా ఇన్స్పెక్టర్‌తో అన్నాడు “జంబూకమంటే నక్క. మిమ్మల్ని సూపర్నెంట్‌గారు మర్యాదగా పిలిచి టీ ఇప్పించి ‘ముసలి నక్కా’ అని స్వచ్ఛమైన భాషలో తిట్టారు”

“అది సరి.... జంబులింగం సార్.... మీరిప్పుడు రైలులోనా వచ్చింది”

“అవును”

“అప్పిడి అన్నా టిక్కెట్టు ఎంగే....”

బిత్తరబోయాడు జంబులింగం “టిక్కెట్టు....టిక్కెట్టా.... ఆహ్వా, హ్వా... మీరు భలే మాట్లాడుతారు సార్....” వంకర్లుపోతూ నవ్వసాగాడు.

“సిరిక్కాదే...” సీరియస్‌గా అన్నాడు మాలీ.

“అంటే....నవ్వొద్దు” జగన్నాథం ట్రాన్స్‌లేట్ చేశాడు.

“సిరిక్కాదె....” మళ్ళీ రెట్టించాడు మాలీ “....ఎంగే....టికెట్.... ఎంగే ఇల్లయి అందే ఫైన్”

జంబులింగం నవ్వడం ఆపేసి.... కాస్త అనునయంగా “గవర్నమెంటు ఉద్యోగం కదండి....డ్యూటీమీద వచ్చినపుడు టికెట్ లేకపోయినా ఫర్వాలేదని....”

“ఎవడు చెప్పింది....నో....ఫైన్ కట్టిదా పోనం”

తను లాక్కోవాల్సిన డబ్బులు మాలీ ఎక్కడఫైన్ కట్టిస్తాడోనని జగన్నాథం “పోనీ వదిలేయండి సార్.... పూర్ ఫెలో సాయంత్రం వచ్చే ట్రైనుకు పంపేద్దాం” అనడంతో కొంచెం శాంతించాడు మాలీ. మెల్ల మెల్లగా జగన్నాథం చెయ్యి పట్టుకుని ఇవతలికి లాగుతూ “నాకీ ఊళ్ళో స్కూలెక్కడుందో చూపెట్టు. విజిట్‌చేసి వెంటనే టికెట్ కొనుక్కుని వైజాగ్ వెళ్ళిపోతాను” అన్నాడు జంబులింగం.

ఇద్దరూ కనుమరుగయ్యారు.

## 3

కొండలు, గుహలు, లోయలు చూపించి ప్రాణాలు తీయందే ఈ జగన్నాథం తనని రైలెక్కించేట్టులేదని నిర్ధారణ చేసుకున్న జంబులింగం ఎలా తప్పించుకు

పారిపోవాలా అని ఆలోచిస్తుండగా "హాల్ట్" అని జగన్నాథం గావుకేక పెట్టడంతో ఆగిపోయాడు.

"మీరింతవరకూ స్కూల్ రామచంద్రా అని గొడవపెట్టింది ఈ తాటాకుల కొంపను చూడ్డానికే గదా.... ఇక చెయ్యండి మీ విజిట్.

స్కూలు అనేసరికి పరాయిదేశం నుండి తన రాజ్యంలోనికి అడుగుపెట్టిన మహారాజులా ఎక్కడాలేని ఠీవి వచ్చేసింది జంబులింగానికి.

"యస్" అంటూ ఆ దృశ్యం చూసిన జంబులింగం ఇంకో అడుగు ముందుకు వెయ్యకుండా ఆగిపోయాడు. భూతప్రేతగణాల మూలస్థానంలా వుందా తాళంవెయ్యని రెల్లుపాక. ఒక విచిత్రమైన చిత్రమైన భయాన్ని కలిగిస్తున్నాయి. పాకలోంచివచ్చే ఒరియా పాటలు నలుమూలల్నుంచి ప్రసారమవుతున్నాయి. కనరువాసనతో కూడుకున్న నీలిపొగలు, ఆరు గుడ్లగూబలు ఊకుమ్మడిగా అరిచాయి. గడగడా వణికిపోతున్నాడు జంబులింగం.

పగలు వెళ్ళి రాత్రి రాబోతున్న సమయమిది.

రైలుబండి గమనంతో బిలిసిపూల మోపులెత్తుకుని వస్తున్నారు నాతవలస గ్రామంనుంచి వచ్చే యువకులు. పనసపళ్ళని నెత్తిన పెట్టుకుని జానపదులుపాడ్తూ మరోపక్కనించి వెళ్తున్నారు చమిడిపల్లెవైపునించి పరుగులెడ్తున్న పైటల్లేని ఒరియా యువతులు.... ఆకాశంలో ప్రయాణిస్తున్న కొంగల బారు.... హఠాత్తుగా ఆగిపోయింది. ప్రకృతంతా చీకటిమయం అయిపోతోంది. నల్లని మబ్బులు ఆకాశం అంతా నిండడంవల్ల మనిషిని ఎత్తిపడేసేంత ఉధృతంగా వీస్తుంది ఈదురుగాలి... దూరంగా వున్న స్టేషన్లోంచి I.W.K. పాసింజరుకి గంటకొడ్తున్నారు పోర్టర్ రామకోటి. మహమ్మారిలాంటి తుఫానురావడానికి సూచనలు భయానకంగా, స్పష్టంగా, నిర్దుష్టంగా కన్పిస్తున్నాయి.... తెల్లగావుండే జంబులింగం కనుగుడ్లలో ఎర్రటిరక్తం వింతగా పేరుకుపోవడం కళ్ళారా చూసిన జగన్నాథం గావుకేక పెట్టబోయి గొళ్ళుమని, అరవబోయి నిస్తేజంగామాత్రం ఉండిపోయాడు.

గుంజలు పాతేసి రెల్లుగడ్డితో వేసిన ఆ పాకలో స్కూలుకు సంబంధించిన అలంకారాలూ, వాతావరణం ఏమాత్రం కన్పించలేదు జంబులింగానికి. పైగా ఆ పాకలో ఒక కొత్తగా పెళ్ళయిన గిరిజన దంపతులు కాపురం వుండడం కళ్ళారాచూసేసరికి ఇందాక రక్తంతో పేరుకుపోయిన కనుగుడ్లు ఇప్పుడు కోడి గుడ్లంత పెద్దవయి ఏ క్షణాన్నయినా పేలిపోవచ్చు అనేంత వేగంగా ముందుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Galikondapuram+Railwaygate**

* * *